నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
14 ఫిబ్రవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా



# కేడర్‌పై ఫోకస్

## ఆపరేషన్ ఆకర్షకు తెర తీసిన పార్టీలు




రాజకీయంలో ప్రత్యర్థి బలం కంటే బలహీనతలను పరిగణలోకి తీసుకుంటే విజయం వరిస్తున్న భావనతో ప్రత్యర్థులు వ్యూహాలను పసిగట్టే పనిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి.ఇందులో భాగంగా ఆపరేషన్ ఆకర్షను ప్రారంభించిన ప్రధాన పార్టీలు గెలుపు కోసం కేడర్‌పై కూడా గురిపెట్టింది. ఈనేపధ్యంలో వారికి తాయిలాలు, పదవుల ఎర చూపి తమ వైపుకు తిప్పుకోవాలన్న భావనలో ఉన్నాయి.ముఖ్యంగా బూత్ కమిటీలు, గ్రామాలు విడిచి వెళ్ళిన వారి ఓట్లను పరిగణలోకి తీసుకుంటూ తమకు ఓటు వేయని వారిని జాబితాలో తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక్కొక్క గ్రామానికి సంబందించిన బూత్ కమిటీ కన్వీర్లపై ప్రత్యర్థి పార్టీలు ఫోకస్ పెట్టి వారిని తమ వైపు తిప్పునే వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తున్నాయి. వారిని తమ వైపుకు తిప్పుకునే విధంగా వారికి భారీ నజరానాలు, అవసరమైతే పార్టీ నామినేటెడ్ పదవి ఇవ్వాలని చూస్తున్నారు.

- ఆపరేషన్ ఆకర్షకు తెర తీసిన పార్టీలు
- ప్రత్యర్థి కేడర్ తమ వైపుకు తిప్పుకునే నజరానాలు
- ముఖ్యంగా బూత్ కన్వీనర్లపై గురి
- ప్రధాన పార్టీలన్నీ ఓట్లు తీసివేత, చేర్చడంపై పరుగులు
- 15 ఏళ్ళ క్రితం ఊరి విడిచినా ఇప్పటికీ ఓట్లు ఉన్న వైనం

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ పార్టీల నేతలు ప్రత్యర్థుల కేడర్‌పై గురి పెడుతున్నారు. ఈనేపధ్యంలో వారికి తాయిలాలు, పదవుల ఎర చూపి తమ వైపుకు తిప్పుకోవాలన్న భావనలో ఉన్నాయి. ముఖ్యంగా బూత్ కమిటీలు, గ్రామాలు విడిచి వెళ్ళిన వారి ఓట్లను పరిగణలోకి తీసుకుంటూ తమకు ఓటు వేయని మిగతా 3వ పేజీలో



ఐదేళ్ళ కొకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల రాజకీయాలలో అనేక క్రీనీడలు చోటు చేసుకుంటున్నాయి. రంగు, రుచి, వాసనలను సంతరించుకుంటున్నాయి. రాజకీయాలలో కనిపించే వాడి..కనిపించని నాడి కొందరిని గడపలు..హద్దులు దాటించేస్తున్నాయి. సార్వత్రిక రాజకీయ క్రీడలో గెలుపు ఓటములు సహజమే అయినా వాటితో సంబంధం లేకుండా నేతలు వ్యవహరిస్తున్న తీరు జగుత్సను కలిగిస్తోంది. తాము ఎక్కడి నుంచి వచ్చామో.. ఎలా ఎదిగామో మరిచిపోయి రాజకీయాలకు కొత్త అర్ధాన్ని చెపుతున్నారు. ఎన్నికలంటే అభ్యర్దుల నుంచి డబ్బు లాగడమే తన పని అనే విధంగా కొందరు నేతలు వ్యవహరిస్తున్నారు. ఇంకొందరు పదవులు.. గ్రామాల్లో పెత్తనంలాంటివి అడుగుతున్నారు. పునాదులు మర్చిపోయిన కొందరు ద్వితీయశ్రేణి నేతలు వ్యాపారాలే పరమావధిగా హామీ తీసుకుంటున్నారు. ఈనేపధ్యంలో సార్వత్రిక ఎన్నికలు ఆర్ధిక కల్పతరువుగా మ ఆరినట్లు గోచరిస్తుంది.కాగా, తామేమిటన్నది ఆలోచించకుండా నేతలు వ్యవహరిస్తోన్న తీరు అభ్యర్ధులకు తలనొప్పులు తెచ్చిపెడుతోంది.జిల్లా వ్యాప్తంగా సాగుతోన్న ఈ తంతు కొందరు నాయకుల బతుకు చిత్రానికి అద్దం పడుతోంది.

# రాయబారాలు.. బేరసారాలు..!!


## పదవులు.. గ్రామాల్లో పెత్తనాలే లక్ష్యం

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

ఎన్నికల యుద్ధం ఆరంభమైంది. సిద్ధం అంటూ అధికార పార్టీ, సంసిద్ధం అంటూ ప్రతిపక్షకూటమి ఎన్నికల రణ క్షేత్రంలో దిగాయి. 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపధ్యంలో ఎన్నికలనే లక్ష్యంగా చేసుకుని స్వామి లాభం..స్వలాభాన్ని చూసుకునే నేతల హడావుడి కూడా అదే విధంగా ఉంటుంది.కాగా, ఎన్నికల సమయంలో రాజకీయాలు రంగులు మార్చుకుంటాయని అందరికీ తెలిసిన విషయమే. పార్టీలు మారటం..అప్పటి వరకు ఉన్న పార్టీలను ఏకడం పరిపాటే..అదే విధంగా తమ పార్టీ నుంచి ప్రత్యర్థి పార్టీకీ వెళ్ళిన నేతలను కూడా అదే స్థాయిలో విమర్శల దాడిని పెంచడం కూడా సహజమే.ఇది ఇలావుండగా, రాజకీయాలలో రంగులే కాదు..అప్పుడప్పుడు రుచులు కూడా మారుతుంటాయి. రంగులు కనిపించినా.. రుచులు కనిపించవు.ఇలా అనేక అంశాల ప్రాతిపదికన నేతలు తమ వ్యవహారశైలిని మార్చుకుంటున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కార్యకర్త దగ్గరనుంచి ..ద్వితీయశ్రేణి నేతలు, ఒక స్థాయి ఉన్న నేతలు సైతం తమ పదవులు, తాయిలాల మీదనే రాజకీయం చేస్తున్నారు.

పునాది మరిచిపోయి వ్యవహారాలు:

ప్రజాసేవ పేరుతో ఐదేళ్ళ క్రితమో..పదేళ్ళ క్రితమో రాజకీయాల్లోకి వచ్చిన కొందరు నాయకులు తమ పునాదులను మర్చిపోయి వ్యవహరిస్తుపన్నారన్న భావన వ్యక్తమవుతోంది.దశాబ్ద కాలంగా మిగతా 3వ పేజీలో



- పనులకు కాదు.. మనికే ప్రాధాన్యం
- పునాదులు మరిచిపోయి వ్యవహారాలు
- ఏకంగా అభ్యర్థులతోనే సిట్టింగులు
- బ్లాక్ మెయిల్ రాజకీయాలు
- దిగజారుతోన్న నైతిక విలువలు

## సత్తెనపల్లిలో అడ్వకేట్స్, అడ్వకేట్ క్లర్క్ రిలే నిరాహారదీక్ష



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

అంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం- 2023 ను, రద్దు చేయాలిసిందిగా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 5 రోజులు గా సత్తెనపల్లి అడ్వకేట్స్ , అడ్వకేట్ క్లర్క్ రిలే నిరాహారదీక్ష ను కొనసాగిస్తున్నారు. మంగళవారం 5వ.రోజు రిలే నిరాహారదీక్ష లో న్యాయ వాదులు షేక్ జానీ ఖాజావలి ,గుజ్జర్లపూడి సురేష్ బాబు, ఉల్లం మధు బాబు, వర్మ, క్లర్క్ పెండెం రత్నరాజు పాల్గొన్నారు. రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన వారిలో... సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్ ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నరిశేటివేణుగోపాల్, సీనియర్ న్యాయవాదులు దేవినేని దస్తగిరి, పి వి యన్ యస్. శాస్త్రి, గంగూరి అజయ్, కొల్లా వెంకటేశ్వరరావు, రామిరెడ్డి, వీరభాస్కర్ రెడ్డి,ఆర్.జి.కె.యం, బాబూరావు లు ఉన్నారు.

## నేడు సరస్వతి శిశు మందిర్ నందు అక్షరాభ్యాస కార్యక్రమం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

“వసంత పంచమి” రోజు (గురువారం) చిన్నారులకు పూజ్య పాదులు శ్రీశ్రీశ్రీ శివస్వామి వారి చేతులమీదుగా శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల, సత్తెనపల్లి నందు అక్షరాభ్యాసము జరుగుఉందని నిర్వాహ కులు తెలిపారు. కావున తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల ప్రధానా చార్యు లు, మన్నవ ధనలక్ష్మి తెలియజేశారు. పూర్తి వివరాలకు ప్రధానాచా ర్యు లు, శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల, గుంటూరురోడ్, సత్తెన ప ల్లి. 9392335903 అనే చిరునామాను సంప్రదించగలరని విజ్ఞప్తి చేశా రు.

## ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ గా “ సుభాని”



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, నరసరావుపేటలో జరిగిన జిల్లా ఎస్. టి. యు. కార్యవర్గ ఎన్నికలలో రాష్ట్ర కౌన్సిలర్ గా ఎస్.ఎం సుభాని, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్.కె సుభాని (సుబ్బు), జిల్లా ఉపాధ్యక్షులుగా పి. నాగవేణు, జిల్లా కార్యదర్శి కె.సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్, ఎస్ టి యు సత్తెనపల్లి మండలశాఖ అధ్యక్షులు ఎస్.ఎం .రహమాన్, ప్రధాన కార్యదర్శి ఎం. అప్పారావు, పి. వెంకయ్య ఎం .వెంకటేశ్వర్లు టి. రాజు, టి. సాల్మన్ రాజు చిన్న సుభాని, నాగరాజు ,తులసీదాసు వేపూరి వెంకటేశ్వర్లు, సుధీర్ పీటర్ పాల్ ,అచ్చయ్య లు సత్తెనపల్లి మండల సభ్యులకు హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు.

## వృద్ధులకు అన్నసంతర్పణ




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం కు చెందిన డాక్టర్ సి సంఘమిత్ర జన్మదినోత్సవం సందర్భంగా స్నేహితురాలు నర్రా భారతి (మాదల) పట్టణంలో ఉన్న ఆదరణ అనాధ వృద్ధుల ఆశ్రమం లో వృద్ధులకు అన్నసంతర్పణ చేశారు. ఈ సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ... అన్నదానం ఓ మహత్తర కార్యం... ప్రతి ఫలాపేక్ష లేని త్యాగం, ఆకలిగా ఉన్న వారి ఆకలి తీర్చే అన్నదానానికి సమమైన దానం మరొకటి లేదని ఆయన అన్నారు. అన్నదానం ఉదకదానం కన్నతల్లితో సమమైనవి... ఆకలి దప్పులను తీర్చగలిగే అన్నదానమే...దానాలలో అత్యున్నతమైనదన్నారు. ఈ కార్యక్రమంలో హృదయ రాజు, హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు సురేష్, సోమశేఖర్, వృద్ధాశ్రమం నిర్వాహకు రాలు రిషిత, వృద్ధులు పాల్గొన్నారు.

# రాజలకాలనీ లో వీధి కుక్కల స్వైరవిహారం





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణంలో ని రాజుల కాలనీ, వాల్మీకి నగర్లో వీధి కుక్కల స్వైరవిహారం చేయడంతో కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. నడి రోడ్డు పై కూర్చొని ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వారిపై ఎగబడుతున్నాయని, దీనితో రాక-పోకలు సాగించాలంటే వాహన చోదకలు నుంచి పాదచారులు వరకు భయప డాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. పుర పాలక శాఖ అధికారులకు, కాలనీ వాసులు పలు మార్లు ఫిర్యాదు చేసినా వారు నిమ్మకు నీరెత్తిన ట్లుగా వ్యవహరిస్తుండటంతో కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలకు చెంతనే రాఘవేంద్ర బాలకుటీర్, వాసవీ జూనియర్ కళాశాల, అదేవిధంగా కృష్ణవేణి జూనియర్, డిగ్రీ కళాశాలు ఉన్నాయి. నిత్యం వంద సంఖ్యలో ఈ మార్గంలో విద్యార్థి, విద్యార్థులు వస్తువుంటారు. దీనికి తోడు కొంత మంది విద్యార్థులు కాలనీ లో కళశాల కు చెందిన వసతి గృహంలో ఉంటున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో గుంపులు, గుంపులుగా వస్తూ పోతుంటారు. పాఠశాల చిన్నారులు సైకిల్ పై, మరి కొంతమంది నడుచుకుంటూ వస్తుంటారు. ఇటువంటి సమయాల్లో కుక్కల తో ఇబ్బంది పడుతున్నారు... రాత్రి సమయంలో ఇటు రావాలంటే పెద్దలు సైతం హడలి పోతున్నారు. నడుచుకుంటూ వెళ్లే వారిపైన, ద్విచక్రవాహన దారులు, కార్లుల్లో వెళ్లే వారిని వెంబడిస్తున్నాయి.. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం చోటుచేసుకోకుండా ముందస్తుగా చర్యలకు ఉపక్రమించాలని కాలనీ వాసులు వాపోతున్నారు.

# అప్రెంటిస్ విధానం ఉపసంహరించుకోవాలి: యుటిఎఫ్




వినుకొండ, మేజర్‌న్యూస్

ఉపాధ్యాయ నియామకాల్లో బానిస వ్యవస్థగా ఉన్న అప్రెంటిస్ విధానం తిరిగి డీఎస్సీ 2024 నియామకాల ఉత్తర్వులలో ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్ కుమార్ తెలియజేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామకాల నోటిఫికేషన్ జీవో ప్రతులను దగ్ధం చేశారు. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 1994 లో ప్రవేశపెట్టిన అప్రెంటిస్ ను 18 సంవత్సరాలు పాటు పోరాడి 2012లో రద్దు చేసుకుని, అప్రెంటీస్ కాలంకు నోషనల్ ఇంక్రిమెంట్స్ సాధించుకొని, ఉపాధ్యాయ నియామకాల్లో వెట్టి చాకిరి విధానాన్ని పారద్రోలి, రెగ్యులర్ స్కేల్లో నియామకాలను సాధించామని తెలియజేశారు. అయితే, ఐదు సంవత్సరాలుగా ఎటువంటి డీఎస్సీ ప్రకటించకుండా ఓవైపు 30 వేల ఖాళీలు ఉండగా కేవలం 6,100 ఖాళీలతో అది కూడా అప్రెంటిస్ విధానంలో నోటిఫికేషన్ ఇవ్వడం విద్యా వ్యవస్థను విస్మరించడమే కాకుండా నిరుద్యోగులను మోసగించడమేనన్నారు. తక్షణమే ప్రభుత్వం పునః సమీక్ష చేసుకొని 30 వేల ఖాళీలను ప్రకటిస్తూ అప్రెంటిస్ లేని డీఎస్సీ నోటిఫికేషన్ మరలా ఇవ్వాలని కోరారు. జిల్లా కార్యదర్శి రవిబాబు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో రివర్స్ విధానాలు పరిపాటి అయ్యాయని ఉపాధ్యాయుల పోస్టులు రద్దు చేస్తున్న జీవో 117 ను వెంటనే తొలగించాలని ఉపాధ్యాయ ఖాళీలను ప్రకటించాలని కోరారు. జీవో ప్రతుల దహన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.ఎ. జిలానీ, రాష్ట్ర కౌన్సిలర్ ఎం. పోలయ్య, జిల్లా సిపిఎస్ కమిటీ సభ్యులు పి. రమేష్ బాబు, సీనియర్ నాయకులు జి. నాగేంద్రుడు, ఇ. వెంకటరెడ్డి, డి.వి. లింగయ్య, ప్రాంతీయ శాఖల బాధ్యులు డి. రవికుమార్, జి. రామారావు, బి.భీమ్లా, బి. భాస్కర్, వి. నాగేశ్వరరావు, జి. ప్రసాద్, బి. గోవింద్ నాయక్, సిహెచ్. తిరుపతిరెడ్డి, సిహెచ్. మల్లికార్జున, సూర్య ప్రకాష్ ఎస్.కె. కాలేషావలి, పి. ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు: జేఏసీ ఛైర్మన్ పెండెం మణిరావు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సమస్యల సాధనకై ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో... ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరిగిందని సత్తన పల్లి తాలూకా ఎపి ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు, జేఏసీ ఛైర్మన్ పెండెం మణిరావు పేర్కొ న్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఏపీ జెఎసి పిలుపుమేరకు గురువారం నుండి వివిధ దశల్లో ఉద్యమం ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. 14 న విధులకు నల్ల బ్యాడ్జీలతో హాజరు కావడం, తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు మెమోరాండం సమర్పించుటం జరుగుతుందన్నారు. 15, 16వ తేదీలలో నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేయుటం, 17న తాలూకా స్థాయిలో ర్యాలీ, ధర్నా చేస్తామన్నారు. 20న జిల్లా కేంద్రాలలో ర్యాలీ, ధర్నా....21 నుండి 24 వరకు రాష్ట్ర నాయకులు జిల్లాలు తిరుగు తూ ఉద్యమ కార్యాచరణను ఉధృతం చేయుటం జరుగు తుందని స్పష్టం చేశారు. ఈనెల 27న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించను న్నామని చెప్పారు. కావున వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు “చలో విజయవాడ” కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# జనంలోకి జనసేన-టీడీపీ ప్రారంభం



వినుకొండ రూరల్, మేజర్‌న్యూస్

మండల పరిధిలోని వెంకుపాలెం గ్రామంలో “జనంలోకి జనసేన-టీడీపీ” కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను తెలిపారు.గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఉమ్మడి మిని మానిఫెస్టోలోని అంశాల ద్వారా చేకూరే లబ్ధి గురించి ప్రజలకు వివరించారు.అదేవిధంగా వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలు గురించి కూడా తెలియజేశారు. నాగ శ్రీను మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో జనసేన - తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి విజయానికి ప్రజలంతా సహకరించాలి అని కోరారు.రాష్ట్రంలో కూడా జనసేన - తెలుగుదేశం పార్టీలు కలయికను ప్రజలు స్వాగతిస్తున్నారు కాబట్టి ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంధం సుబ్బారావు, మరియు జనసేన పార్టీ వినుకొండ మండల అధ్యక్షుడు గండికోట మణికంత, శావల్యాపురం మండల అధ్యక్షులు అడపాల అనిల్ కుమార్, మండల కార్యదర్శి గణప రమేష్, నూజెండ్ల మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి రజబాబు, గ్రామ అధ్యక్షుడు గణప గురుబ్రహ్మం, గ్రామ అధ్యక్షులు అడపాల చిరంజీవి మరియు టిడిపి గ్రామ అధ్యక్షుడు అడపాల శ్రీనివాసరావు, వినుకొండ బీసీ సెల్ టిడిపి అధ్యక్షుడు గుడిపాటి కృష్ణ యాదవ్, గ్రామ పార్టీ నాయకులు అక్కయ్య, సీనియర్ నాయకుడు బొమ్మిశెట్టి వెంకటనారా యణ, నాయకుడు సింగంశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 'కేడర్' పై ఫోకస్..!!

(మొదటి పేజీ తరువాయి)

వారిని జాబితాలో తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీ కేడర్ ఒక్కొక్క గ్రామానికి సంబంధించిన బూత్ కమిటీల కన్వీనర్లనే లక్ష్యంగా చేసుకుని వారిని తమ వైపు తిప్పుకునే ఎత్తుగడలో ఉన్నాయి. కమిటీల కన్వీనర్లనే లక్ష్యంగా చేసుకుని వారిని తమ వైపు తిప్పుకునే ఎత్తుగడలో ఉన్నాయి. రాష్ట్రంలో కు'యుక్తి 'రాజకీయాలు నడుస్తున్నాయి. వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కయుక్తి రాజకీయాలు చేయడంలో దిట్టగా మారాయి. రాజకీయాలు కమర్షియల్ అయిన నేపథ్యంలో డబ్బు విచ్చల విడిగా చల్లేందుకు కూడా వెనుకాడటంలేదు. 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారిన తరుణంలో ఏ చిన్న అవకాశాన్ని వదులుకోకూడదన్న నిర్ణయంలో ఉన్నారు. ముఖ్యంగా వైసిపి, టిడిపిలు ఈ పంథాను కొనసాగిస్తున్నాయి. ఇప్పటికే ప్రత్యర్ధి పార్టీల కంచుకోటలపై కన్నేసిన నేతలు వారి ప్రయత్నాలలో బీజీగా ఉన్నారు. ఏ పార్టీ అయినా.. ఎంత కేడర్ ఉన్నా .. ఎన్నికల సమయంలో 'పోల్ మేనేజ్మెంట్ 'లేకపోతే ఓడిపోవడం తథ్యం. ఈనేపధ్యంలో ఎన్నికల సమయంలో పోల్ మేనేజ్ చేసే వారిపై కన్నేసిన పార్టీల నేతలు వారిని తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలలను ముమ్మురం చేశారు. ఇదిలావుండగా, పాలక వైసిపి ఎన్నికలకు సంబంధించి అన్నీ అంశాలను తమ చేతుల్లోకి తీసుకుని బలంగా కన్పిసోంది. కొందరిని ఆపరేషన్ ఆకర్ష ద్వార పార్టీలోకి తీసుకున్న వైసిపి వ్యూహాత్మక ఎత్తుగడలలో టిడిపి కంటే ముందుందని చెప్పవచ్చు. కాగా, వైసిపి బలహీనతలను తమకు అనుకూలంగా మలుకుంటూ ముందుకు సాగుతోన్న టిడిపికి కూడా అనేక అంశాలు కలిసి వస్తున్నట్లు తెలుస్తుంది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వైసిపిపై నెలకొన్న అసంతృప్తులను తమకు అనుకూలంగా మలుచుకుంటూ ముందుకు సాగుతున్నారు. అదే విధంగా పాలక పార్టీ లొసుగులను తమ వేగుల ద్వార తెప్పించుకుంటున్న టిడిపి వైసిపిని నైతికంగా దెబ్బకొట్టాలంటే ద్వితీయశ్రేణి కేడర్ను అనుకూలంగా చేసుకుంటుంది. పైకి కనిపించడంలేదు.. కాని వైసిపిలో అంతర్గత విభేదాలు ఉన్న మాట వాస్తవం.ఇది పసిగట్టిన టిడిపి ఆయా ప్రాంతాలలో తమ సైన్యంను పంపించి వైసిపి సైన్యంను తమ వైపు తిప్పుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లుగా సమాచారం అందుతోంది.

**మూడు నెలల ముందే మేల్కొన్న వైసిపి :**

2024 ఎన్నికలే లక్ష్యంగా చేసుకున్న వైసిపి మూడు మాసాల ముందు నుంచే అనేక చర్యలు తీసుకుంది. ఇప్పటికే వాలంటీర్ల వ్యవస్థ ను పటిష్టం చేసుకున్న వైసిపి తదనంతరం సచివాలయ కన్వీనర్లను కూడా ఏర్పాటు చేసిన విషయం విధితమే. 50 గృహాలకు సంబంధించి అన్నీ వివరాలను నమోదు చేసుకున్న పాలక పార్టీ సంక్షేమ పథకాలను దగ్గరుండి ఇప్పించే బాధ్యతలను వైసిపి సచివాలయ కన్వానర్లకు అప్పజెప్పిందంటే ఆయా ప్రాంతాలలో పూర్తి స్థాయి పట్టును సాధించినట్లే. ఇక తెలుగుదేశం విషయానికి వస్తే ,వీళ్ళు అదే పంథాను అమలు పరచాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.ప్రతి ఇళ్ళకు ఒక సాధికార కమిటీని ఏర్పాటు చేసి అందుకనుగుణంగా ఆ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని భావిస్తుంది. ఇటీవల కూడా చంద్రబాబు వాలంటీర్ల వ్యవస్థపై వ్యాఖ్యానించ విధానాన్ని బట్టి చూస్తే కావాలనే చంద్రబాబు వ్యూహాత్మకంగా వాలంటీర్లపై అనుచిత వాఖ్యలు చేసినట్లుగా అనిపిస్తుంది.అయితే పార్టీ పరంగా అలా ఉన్నప్పటికీ ప్రత్యర్థులను నైతికంగా దెబ్బకొట్టాలంటే ప్రత్యర్థి పార్టీల బూతు కన్వీనర్లను తమ వైపుకు తిప్పుకుంటే వారి దగ్గర ఉన్న సమాచారం మొత్తం తీసుకుని ప్రత్యర్థి పార్టీల వ్యూహాలకు ప్రతివ్యూహాలను రచించవచ్చు.

**15 ఏళ్ళ క్రితం ఊరు విడిచి వెళ్ళినా ఇంకా వారి ఓట్లు :**

15 ఏళ్ళ క్రితం ఊరు విడిచి వెళ్ళిన వారి పేర్లు కూడా ఇంకా ఓటర్ లిస్టులో ఉందంటే అధికారులు ఏ విధంగా పనిచేస్తున్నారో అర్థం మవుతోంది. ఇప్పటి వరకు అలాంటి ఓట్లు ఎందుకు తొలగించలేదన్న భావన వ్యక్తమవుతోంది. ఆయా ప్రాంతాలలో వార్డులలో ఉన్న రాజకీయ నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాటిని ఉంచమని కోరినప్పటికీ అధికారులు వాటినితీసి వేయాల్సిన అవసరంఉంది. దీనిపై రెవిన్యూ అధికారుల దృష్టి సారించాల్సిన అవస రం ఉంది. ఒక్కొక్క సమయంలో ఆ ఓట్లు గెలవటానికి నాంధి కావచ్చు. ఈ నేపధ్యంలో ప్రధాన పార్టీలు ఇలాంటి రాజకీయాన్ని ఆమోదించకూడదు.

**మొదలైన ఓట్ల రాజకీయం :**

ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఓట్లు కీలకం కానున్నాయి. ఈ తరుణంలో పోల్ మేనేజ్మెంట్ నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇటీవల దొంగ ఓట్లు అధికంగా ఉన్నాయని వాటిని తీసివూయాలని టిడిపి ఎన్నికల కమీషన్ను ఆశ్రయించింది. గతంలో టిడిపి చేసిన పనులను మేమెందుకు చేస్తామని సాక్షాత్తు చంద్రబాబు నియోజకవర్గం కుప్పంలోనే సుమారు 30 నుంచి 40 వేల దొంగ ఓట్లను తీసి వేయడం జరిగిందని వైసిపి ఆరోపిస్తుంది. దీంతో ఎన్నికల కమీషన్ చర్యలు దిగింది. ఇటీవల అన్నీ జిల్లా కలెక్టర్లతో సమావేశం అయిన ఎన్నికల కమీషన్ ఎన్నికల జాబితా నిష్పక్షపాతంగా ఉండాలని సూచించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నారు. అన్నీ పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

# త్వరలో మెడికల్ కాలేజి ప్రారంభం





**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల – బ్రహ్మణపల్లి వద్ద నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ – హాస్పిటల్ అతి త్వరలోనే అందుబాటులోకి రాబోతుందని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి తెలిపారు.

**ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి**

మంగళవారం హాస్పిటల్ పరిసరాలు పరిశీలించారు. పనులు ఎంతవరకు జరిగాయో తెలుసుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. మొదటి ఫేజ్ కింద హాస్పిటల్ నందు 100పడకలను మరో వారం, పదిరోజులలో ప్రారంభిస్తున్నాం అని వెల్లడించారు.

# పకడ్బందీగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి





## -జిల్లా కలెక్టర్ శివశంకర్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మార్చి-8న పల్నాడు జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన కోటప్పకొండలో మహాశివరాత్రి ఉత్సవాలను ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని డా.బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాలులో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో తొలి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రదేశంలో గుర్తింపు బోర్డులను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శీఘ్ర గతిన దర్శనం జరిగేలా ప్రోటోకాల్ పాటించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యమ్నాయమ మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన చోట బక్తులకు ఉపయోగపడేలా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పాత కోటయ్య గుడి వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అనౌన్స్ సిస్టం ఏర్పాటు చేయాలని దానిని కమాండ్ కంట్రోల్ రూముతో అనుసంధానం చేయాలన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ విధులు కేటాయించిన అన్ని శాఖలు వారి వారి విధులను నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. స్థానిక శాసన సభ్యులు గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టి సారించి భక్తులకు అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలన్నారు. అలాగే క్యూ లైన్లలోని భక్తులకు మంచి నీరు మజ్జిగ అందించాలని అన్నారు. అంతే కాకుండా మరుగు దొడ్లు అవసరమైన చోట ఏర్పాటు చేయాలన్నారు. తిరునాళ్ళలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించా లన్నారు. మహాశివరాత్రి తిరునాళ్ళను విజయ వంతం చేసేందుకు అన్ని శాకలు సమన్వయంతో పనిచేయాలన్నారు. మెట్ల మార్గంలో అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం,జిల్లా ఆటవీ శాఖాధికారి రామచంద్ర రావు, కోటప్ప కొండ ఆలయ ఛైర్మన్ కొండల రావు, కోటప్ప కొండ ఆలయ ఈ.ఓ.శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొనారు.

# రాయబారాలు... బేరసారాలు...!!

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాలలో ఉండే నాయకులు ఎంతో కొంత గుర్తింపు..గౌరవాన్ని పొందాల్సిన మేరకు ఎమ్మెల్యేల నుంచి పొందిన సదరు వ్యక్తులు ఈ ఎన్నికల్లో తమ పునాదులను మర్చిపోయి ఎమ్మెల్యేలపైపై బాణాలు సంధిస్తున్నారు. కొందరు నేతలు బేరసారాలు సాగిస్తున్నారు. నాకు ఇది చేస్తేనే నేను మీతో నడుస్తాను.. అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. అయితే గత ఏదేళ్ళ నుంచి చేసిన మేలు..పనులను మరిచి పోయి వ్యహరిస్తున్నారన్న భావన పార్టీ కార్యకర్తలలో వ్యక్తమవుతోంది.

**పనులకు కాదు.. మనీ, పెత్తనంకే ప్రాధాన్యం :**

ఒక స్థాయిఆకి ఎదిగిన నేతలు తామున్న పంచాయితీలలో పెత్తనం తోపాటుగా .. అధికారాన్ని కట్టబెట్టాలన్న షరతు నాయకులకు విధిస్తున్నట్లు తెలుస్తోంది.అదే విధంగా పంచాయితీ వార్డులలో, మున్సిపాలిటీ వార్డులలో ప్రచారానికి వస్తున్న అభ్యర్థులను సమస్యలను పరిష్కరించాలని కోరకుండా తన లాభాపేక్షను దృష్టిలో ఉంచుకుని వ్యవహరిస్తున్నా తీరు కొందరు అభ్యర్థులకు విస్మయానికి గురిచేస్తోంది. ఇటీవల ఒక గ్రామానికి సంబంధించి అధికార,ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలు ఉన్నఆరు. ఈనేపధ్యంలో అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీలోకి వచ్చారు.ఈ తరుణంలో అధికార పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులకు గ్రామ పెత్తనం ఇస్తారేమో అన్న విధంగా మథన పడుతున్న క్రమంలో ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి ఎవరు పార్టీలో చేరినా మీకే గ్రామ పెత్తనం ఉంటుందన్న భరోసా ఇవ్వడంతో మళ్ళఈ పార్టీలో సదరు నేతలు యాక్టీవ్ అయినట్లు తెలుస్తోంది.ఇలాంటి ఘటనలు అధికార, ప్రతిపక్ష పార్టీలలో ఉంటున్నాయడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇది ఇలావుండగా,ఒక స్థాయి నాయకులు పార్టీలోనే కొనసాగుతూనే మనీ మైండ్‌గేమ్ ఆడుతుంటారు. కొందరు నాయకుల అయితే ఒక అడుగు ముందుకు వేసి మాగ్రామానికి ఇంత ఇవ్వండి.న అన్నఈ మేము చూసుకుంటాము డిమాండ్ చేస్తున్నారు. దీంతో అభ్యర్థుల ఆశ్చర్య పోతున్నారు. అదే విధంగా గ్రామాలలో తమకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని అలగడం వారి నైజం ఇలాంటి వారిని బుజ్జగించి హామీలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం పార్టీ అభ్యర్థులు ఇదే పనిలో మునిగారు.

**ప్రజాప్రతినిధుల వ్యవహారశైలి కూడా..**

స్థానిక సంస్థలలో కొద్దిపాటి ప్రజల గుర్తింపుతో గెలిచిన నేతల పరిస్థితి కూడా భిన్నంగా లేదని పిస్తోంది. ఎన్నికల్లో గెలిచిన తరువాత పార్టీ పట్ల ,తమను ఎన్నుకున్న ప్రజల పట్ల కృతజ్ఞత భావం లేకుండా పోతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. సొంత పనులు,పైరవీలతో సంపాదించుకుంటూనే ..అవసరమనుకుంటే బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడంలో ఏ మాత్రం సంకోచించడంలేదన్న ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.

**ఎన్నికల తరువాత తమ పరిస్థితి ఏమిటి..?**

తమ స్థాయికి తగ్గట్లుగా పనులు చేసినా.. గెలిచిన తరువాత కూడా తమ నాయకుడు ఇదే ప్రాధాన్యత నాస్తాడా ఇవ్వడా.. అన్న సందేహంలో ఉంటున్నారు. ఈ జాడ్యం ఎక్కువగా ద్వితీయశ్రేణి నేతల్లో వ్యక్తమవుతోంది. పెత్తం ఇస్తాడా ఇవ్వడా అన్న సందేహం వ్యక్తం చేస్తూనేసదరు నేతల వద్ద హామీలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా నియోజకవర్గంలో తమకు సంబంధించిన పనులు చేసుకునే విధంగా ఉండాలని తమకు ప్రభుత్వ అధికారుల నుంచి ఏ విధమైన ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అభ్యర్థుల దగ్గర హామీలు తీసుకుంటున్నట్లుగా సమాచారం అందుతోంది.

**అభ్యర్థులకు తలనొప్పిగా మారినా నేతల వ్యవహారం :**

అభ్యర్థులు గ్రామాల్లో పర్యటిస్తున్న నేపధ్యంలో నేతల వ్యవహారశైలి, వారి మాటలను వింటోన్న ఎమ్మెల్యే, అభ్యర్థులు విస్తుపోతున్నఆరు. ఇన్నాళ్ళు వీరికేనా ప్రాధాన్యత ఇచ్చానన్న ఆవేదనలో ఉంటున్నారు. ఇటువంటి వారినా నేను పోషించింది అన్న హేహ్య భావం కలుగుతోంది. తమ రాష్ట్రప్రాంతాలలో సమస్యలు ఉన్నాయి..వాటిని పరిష్కరించాలి అని అడగాల్సింది పోయి తమ స్వలాభాలను చూసుకోవడం అభ్యర్థులకు బాధగా ఉంటోంది.







# 10 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేసిన జగన్ రెడ్డి

- జాబ్ క్యాలెండర్ ఇస్తానని చాపల కోట్లు పెట్టుకోమన్న సీఎం
- జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేది యువతే
- ఎన్నికల ముందు దగా డిఎస్సి మోసం -మెగా డీఎస్సీ ఇవ్వాలి
- పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు

వినుకొండ, మేజర్‌న్యూస్

ఎన్నికల ముందు నిరుద్యోగులను మోసం చేసేందుకు సీఎం జగన్ రెడ్డి దగా డీఎస్సీని విడుదల చేయటం దుర్మార్గమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ తెలుగు యువత మరియు టిఎన్ఎస్ఎఫ్, ఐ .టీడీపి ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్, స్థూపం సెంటర్ నుండి నరసరావుపేట రోడ్డు నందుగల అంబేద్కర్ గారి విగ్రహం వద్ద వరకు చేపట్టిన నిరసన ర్యాలీకి జీ.వి ఆంజనేయులు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. నరసరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే నాలుగేళ్లగా ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని నిరుద్యోగ వ్యతిరేక వైసిపి ప్రభుత్వం నేడు యువతను మోసం చేసేందుకు 6100 ఉపాధ్యాయ పోస్టులకు ఎన్నికల ముందు డీఎస్సీ ఇవ్వటం ముమ్మాటికీ మోసమే అన్నారు. చాలామంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకొని అర్ధాకరితో మగ్గుతుంటే దుర్మార్గపు ప్రభుత్వం దగా చేసిందన్నారు. 24 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రభుత్వం ఇస్తుందని ఆశించిన నిరుద్యోగుల ఆశను ఈ ప్రభుత్వం అడియాసలు చేసి దుర్మార్గంగా వ్యవహరించిం దన్నారు. ఎన్నికల ముందు ప్రత్యేక డీఎస్సీ ఇస్తానని అధికారులకు రాగానే జగన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని నమ్మ బలిసిన జగన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా యువతను నట్టేట ముంచారని విమర్శించారు. టిడిపి పాలనలో చంద్రబాబు నాయుడు లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని వివరించారు. నిరుద్యోగులకు జాబు రావాలంటే టిడిపి జనసేన సంయుక్త ప్రభుత్వం ద్వారా బాబు రావాల్సిందేనని తెలిపారు. ఎన్నికల ముందు దగా కోరు జగన్ రెడ్డి మాటలు విని ఓట్లేసిన యువతకు చేసిన దగాపై పోరాడుతున్న నేటి యువతే జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో వికలించి గద్దె దించటం ఖాయమని అన్నారు. కల్తీ మద్యం, గంజాయి, ఇసుక, మట్టి అమ్ముకుంటూ జగన్ రెడ్డి వేల కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక జగన్ రెడ్డి తీసుకొచ్చిన గంజాయి మత్తులో యువత అన్యాయం అయిపోతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కల్తీ మద్యం ద్వారా 35 లక్షల మంది అనారోగ్య పాలై, 5200 మంది కల్తీ మద్యంతో ప్రాణాలు కోల్పోయారని వివరించారు. నిరుద్యోగ యువతను దగా చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి యువత తగిన గుణపాఠం చెప్తుందని, అందుకు నిదర్శనం రాష్ట్రంలో నేడు ప్రభుత్వంపై యువత వ్యతిరేకతెనని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో బోడేపూడి శంకర్ వినుకొండ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు లగడపాటి శ్రీనివాస్,జానీ, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నర్రా కిషోర్, మాజీ తెలుగు యువత అధ్యక్షులు వీరగంధం ఆనంద్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చింత గంగయ్య, జిమ్ జానీ, సాహేబా, పల్నాడు జిల్లా తెలుగు విద్యార్థి అధికార ప్రతినిధి వీర గంధం ప్రశాంత్, వినుకొండ పట్టణ మరియు ఐదు మండలాల తెలుగు యువత అధ్యక్షులు తోమాటికాశీశ్వర్ రావు, అబ్బూరి శ్రీకాంత్ గోనుగుంట్ల ధనుంజయరావు, బొల్లా సుబ్బారావు, ఎంకే రెడ్డి, నిమ్మకాయల బాబురావు, మేడ అశోక్, మేదరమెట్ల అనీల్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కరీం టౌన్ అధ్యక్షుడు కాజా,సాయి , చంద్రశేఖర్ రెడ్డి,సంతోష్ కుమార్, అన్ని మండల పార్టీ అధ్యక్షులు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మీసాల మురళీకృష్ణ యాదవ్ గంగినేని రాఘవ డబ్బా సుభాని, సిద్ధారపు ఫరీదు, తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఆచరణ సాధ్యం కాని నినాదంతో ప్రజలను మభ్య పెడుతున్న వైయస్సార్ సీపీ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ఆంధ్ర ప్రదేశ్ ఏకైక "రాజధాని"అమరావతి" మాత్రమే...మూడు రాజధానులనే మోసపూరిత, ఆచరణ సాధ్యం కాని నినాదంతో ప్రజలను ఏపీ ప్రభుత్వం మోసగిస్తుందని ప్రముఖ న్యాయవాది, సత్తెనపల్లి నియోజకవర్గ అమరావతి పరిరక్షణ సమితి జేఏసీ కన్వీనర్ నరిశేటి వేణుగోపాల్ అన్నారు. ఈడొచ్చిన వివరం తెలియని అపరిపక్వ నేతల మాటల, తూటాలతో అసంతృప్తి తో అమరావతి ఉద్యమకారులు రగిలిపోతున్నారని ఆయన అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...మూడు రాజధానుల నినాదంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రచారం నిర్వహిం చి, డిపాజిట్లు సంపాదించుకోవడం కూడా వైయ స్సార్ సిపి కి కష్టమేనన్నారు. అమరావతి ఆంధ్ర ప్రదేశ్ ఏకైక రాజధాని...ఆ రాజధానిని ధ్వంసం చేశారు. భూములు ఇచ్చిన రైతులను వీధుల పాలు చేసారు. భౌతిక దాడులు, అక్రమ నిర్బంధాలు, కే సులు, దూషణలతో మానసికంగా, శారీరకంగా అమరావతి ఉద్యమకారులను వేధించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక వెసులుబాటు లేకుండా పూట గడవడమే కష్టం అనే స్థితికి అన్నం పెట్టే రైతన్నను తీసుకోచ్చారని, పాలకుల పాపం పండింది...మరికొద్ది రోజుల్లోనే అమరావతి రాజధాని కి భూములిచ్చిన రైతులు,రైతు కూలీలకు మంచి రోజులు రాబోతున్నాయి...అజరామరమైన ,అద్భుతమైన, ప్రజా రాజధాని అమరావతి అతి త్వరలో ఆవిష్కృతమవుతుందని తన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. అమరావతి రాజధాని ఉద్యమ కారులపై జరిగిన" రాజ్యహింస"పై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోనే వరకూ మా పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## చోరి జరిగిన ఇంటిలో
## క్లూస్ టీమ్ పరిశీలన



మాచర్ల, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణంలోని రామాటాకీస్ సమీపంలో, సవేరా లాడ్జీ బజారులో ఆదివారం రాత్రి చోరి జరిగింది. ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి తాళాలు పగలగోట్టి 5 సవర్ల బంగారం దొంగిలించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే టీచరు షేక్ సుభాని ఇంటిలో ఇంటి తాళాలు, కప్ బోర్డు తాళాలు పగలగోట్టి బంగారు గొలుసు, చెవి దిద్దులు తదితర చోరికి గురైనాయి. సుభాని, అతని భార్య శుక్రవారం సొంత ఊరు గుంటూరుకు వెళ్ళారు. ఆదివారం రాత్రి వచ్చి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. నగలు చోరికి గురైనట్లు తెలుసుకొని సోమవారం పట్టణ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. మంగళవారం గుంటూరు నుండి క్లూస్ టీమ్ వచ్చి ఆధారాలు సేకరించారు. పట్టణ పోలీసుస్టేషన్కు సమీపంలో ఉన్న ఇళ్ళలో తరుచూ దొంగతనాలు జరుగుతుండటం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో పోలీసు స్టేషన్ ప్రక్కనే ఉన్న బస్టాండ్ వెనుక ఎవరు ఇంటిలో లేని సమయంలో రిటైర్డు బ్యాంక్ మేనేజరు ఇంటిలో దొంగతనం జరిగింది. పోలీసులు ఈ కేసును చేధించటం కూడ జరిగింది. ఆ విషయం మర్చిపోక ముందే మరో సంఘటన జరగటం ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది. శుక్రవారం ఇక్కడ దొంగతనం చేసిన రోజే మరి కొన్ని చోట్ల కూడ దొంగలు చోరికి ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. పట్టణ పోలీసులు అప్రమత్తం అయి నిఘా విభాగాన్ని పెంచాలని, అవసరం ఉన్న చోట్ల సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని తమకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



నరసరావుపేట, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నరసరావుపేట సెయింట్ ఆన్స్ స్కూల్లో ఇన్స్పైర్ జిల్లా వైద్య విజ్ఞానిక ప్రదర్శన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో, శాస్త్రీయ వైఖరితో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పరిష్కార మార్గం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లుగా, నూతన అంశాలపై సైన్స్ అండ్ టెక్నాలజీ విషయాలను, పాఠశాల విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకు వచ్చినదని ఏ ఎస్ పి బాలన్స్, డిజిటల్ క్లాస్ రూమ్ లు, కరికులం మొదలగు అన్ని వినూత్నమైన విషయాలను చేర్చిందన్నారు.పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఐ. ఎఫ్ జ్యూరీ మెంబర్ డాక్టర్ మహిమ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సెంట్రల్ స్కూల్ సిస్టర్ విక్టోరియా సైన్స్ ఆఫీసర్ మధు కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా వాణి విద్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీలో ఉన్న వాణి విద్యానికేతన్ పాఠశాల 39 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కెవి రమణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని ముఖ్యంగా కళా రంగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ అంజనీకుమారి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీలంతా ఐక్యంగా పోరాడాలి: బీసీ సంక్షేమ సంఘం

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

జంగా కృష్ణమూర్తిని రాజకీయ బలి పశువుని చేసిన జగన్ రెడ్డికి వ్యతిరేకంగా రాష్ట్ర బీసీ లంతా ఐక్యంగా పోరాడాలని గురజాల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. వైసీపీ బీసి అధ్యయన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జంగా కృష్ణమూర్తి ని రాజకీయ అవసరాలకు వాడుకొని ఎలాంటి ప్రాతినిధ్యం లేకుండా బలి పశువుగా చేశారని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర మంతా తిరిగి వైసీపీ గెలుపుకు కృషి చేసినటువంటి కృష్ణమూర్తికి ఏమాత్రం రాజకీయంగా పదవులు అవకాశం ఇవ్వకుండా మోసగించారని పిడుగు రాళ్లలో బీసీ సంక్షేమ సంఘం విలే కరుల సమావేశంలో తెలియజేశారు. రాష్ట్ర బీసీల పట్ల వైసీపీ ప్రభుత్వానికి బీసీల అభివృద్ధి పట్ల ఎంత బాధ్యతగా వుందో కృష్ణమూర్తి విషయంలో చూసిన తర్వాత అర్థమవుతుందని, రాష్ట్ర బీసీ లంతా వైసీపీ కుట్రలను వ్యతిరేకిస్తూ రాబోయే కాలంలో బీసీలంతా ఐక్యమై



వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని తెలియ జేస్తున్నామన్నారు. 2019లో ఎన్నిక లకు ముందు నరసరావుపేటలో జరిగి నటువంటి వైసీపీ బహిరంగ సభలో జగన్మోహన్ రెడ్డి జంగా కృష్ణమూర్తిని పక్కన పెట్టుకొని జంగా అన్నకి క్యాబి నెట్లో మంచి స్థానాన్ని కల్పిస్తానని వేలాది మంది ప్రజల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత గురజాల నియోజకవర్గంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా మోసగించారని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అనేకమంది బీసీ కులాలకు చెందిన నాయకులను హత్యలు గావించి వేలాదిమంది బీసీలపై దాడు లకు పాల్పడినటువంటి దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వానికి బీసీలంతా తగిన విధంగా బుద్ధి చెప్పాలని, ఒకవైపు వైసీపీ పార్టీలో బీసీలను వాడుకొని మరోవైపు ప్రతిపక్ష పార్టీలో ఉన్నటు వంటి బీసీ నాయకులను హతమార్చి నటువంటి దుర్మార్గపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలంతా ఏకం కావాలని తెలియజేస్తున్నాం. వేలాదిమంది బీసీలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బం దులకు గురిచేసి, ఎంతోమంది బీసీలపై దాడులు చేసినటువంటి చరిత్ర వైసీపీ ప్రభుత్వానిదని రాష్ట్ర బీసీ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి స్థాయిలోనే ఇలా ఉంటే సామాన్య బీసీల పరిస్థితి ఏంటి అనేది రాష్ట్ర బీసీలంతా చర్చించుకు న్నటువంటి పరిస్థితి అని, బీసీలకు ఏమాత్రం రక్షణ లేదని బీసీల రక్షణ కోసం బీసీలంతా సంఘటితమై బీసీ హక్కుల సాధన కోసం బీసీల రాజకీయ ప్రాతినిధ్యం కోసం పోరాడాలని పిలుపు నిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నాయకులు కొక్కెర కొండలు, ముప్పన వెంకటేశ్వర్లు, ఎడవల్లి కొండల గౌడ్, దూదేకుల కాసిం సైదా, కుంచపు నాగలింగేశ్వర రావు, నారా బోయిన నరసింహారావు, అనంతుల శ్రీనివాసరావు, దూదేకుల సలీం, చింతల అజయ్‌కుమార్ యాదవ్, దాసరి నాగరాజు, కర్పూరపు కోటేశ్వరరావు, కెగర్ల గిరి, మీలనుగల ప్రసాదు, శ్రీకాంత్, దూదేకుల భాష, యలగాల హనుమంతరావు, కంభం పాటి ముక్కంటి, దీకొండ కిరణ్, ఎరగాని లడ్డు, అనిల్ సైదా, ఈశ్వర్, యలగాల శేషగిరి, డాక్టర్ కేపీ వెంకయ్య, యువ ఫౌండేషన్ ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌ను సందర్శించిన సిడిపిఓ శ్రీవల్లి

పిడుగురాళ్ల మేజర్‌న్యూస్

అంగన్వాడి సెంటర్ ను పిడుగురాళ్ల సిడిపిఓ శ్రీవల్లి మంగళవారం సందర్శించారు. పట్టణంలోని కుమ్మరిపాలెం1 అంగన్వాడి సెంటర్ ను సిడిపిఓ శ్రీవల్లి, సూపర్వైజర్ టీ.ప్రసన్నలు సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ లోని రిజిస్టర్ లను పరిశీలించారు. అలాగే అంగన్వాడి సెంటర్లో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలను, ఆహార పదార్థాల స్టాక్ ను పరిశీలించారు. అనంతరం వారు పిల్లలతో ముచ్చటించారు. పిల్లలకు వివిధ ఆటలు,పాటలు, చిత్రపటాలతో జరిగే విద్యాభ్యాసాన్ని వారు పరిశీలించారు. అలాగే అంగన్వాడి సెంటర్ పరిధిలోని గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిడుగురాళ్ల మహిళ శిశు సంక్షేమ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ సెంటర్లను సాధారణ పరిశీలన చేస్తున్నా మన్నారు. దీనిలో భాగంగా కుమ్మరిపాలెం 1



అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించడం జరిగింద న్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంగన్వాడి కేంద్రాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అంగ న్వాడి సెంటర్‌లో పిల్లలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం, వివిధ రకాల వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్యంపై శ్రద్ధ, పరిశు భ్రత వంటి అంశాలకు సంభందించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వీటిని పరిశీలి ంచేందుకు అంగన్వాడి సెంటర్ల సందర్శన చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అంగన్వాడి కార్యకర్త బి.ఎస్.జ్యోతి, ఆయాలు వున్నారు.

# 18న జరిగే 20వ మహాసభను జయప్రదం చేయండి

నరసరావుపేట మేజర్ న్యూస్

ఈనెల 18న మంగళగిరిలో పౌర హక్కుల సంఘం గుంటూరు ఉమ్మడి జిల్లా 20వ మహాసభ జరగనుందని జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరావు అన్నారు. మంగళవారం నరసరావు పేటలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరావు మాట్లాడుతూ పౌరహక్కుల సంఘం 50 ఏళ్ల కు పైగా పౌర, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతుందని, ఈ క్రమంలో ఆరుగురు అమరు లయ్యారని, పౌర హక్కుల సంఘం ఎలాంటి బెదిరింపులకు భయపడ కుండా రాజ్యం చేస్తున్న హింసను తీవ్రంగా ఎండ కడుతుందని, పౌర హక్కులు కాపాడటం కోసం పోరాడుతుంది అని అన్నారు, ఇటీవల కాలంలో వీక్షణం పత్రిక ఎడిటర్ ఎన్ వేణుగోపాల్, విప్లవ రచయిత ఎన్.రవి ఇళ్లపై




ఎన్ఐఏ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, గతంలో కూడా పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అయిన చిట్టిబాబు, చిలుకా చంద్రశేఖర్ ఇళ్లపై దాడి చేశారని, అనేకమంది ప్రజాసంఘాల నాయకులు పై, మహిళా సంఘాలపై ఉప కేసులు నమోదు చేసి, ఎన్ఐఏ దాడిలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా పౌర హక్కుల సంఘం పోరాడుతుందని, పౌర హక్కుల సంఘం గుంటూరు జిల్లా 20వ మహాసభలను మంగళగిరి సీపీఐ ఆఫీసులో ఈనెల 18వ తేదీన జరుగునున్నదని ఈ సభలను జయప్రదం చేయాలని నేడు కర పత్రాలు ఎన్జీవో హెూమ్‌లో ఆవిష్క రిస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిడిఎం నాయకులు వై వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, జి. రామకృష్ణ, భారత బచావో జిల్లా అధ్యక్షులు వి. కోట నాయక్, భారత బచావో గుంటూరు కృష్ణా జిల్లాల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోలా నవజ్యోతి, పీకే ఎస్ నాయకులు కంబాల ఏడుకొండలు, ఎస్ సాంబయ్య, కే ఎన్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కే. కృష్ణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి రంగయ్య, సిఐటి యు నాయకులు షేక్ శిలారు, ఎంఐఎం పార్టీ పట్టణ కార్యదర్శి షేక్ ధరియావలి, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వినుకొండ పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు టిడిపిలోకి కేశవరెడ్డి రాక ఆయనతోపాటు మరో వెయ్యి మంది చేరికలు

మాచర్ల మేజర్‌న్యూస్:



మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ రాజకీయ నాయ కులు యెనుముల కేశవరెడ్డి నేడు పార్టీలో చేరుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఆయన నెహ్రూ నగర్ లోని కోర్టు ఎదురు పార్టీ కార్యాలయాన్ని సిద్ధం చేసినట్లు పలువురు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా జనసేన ఆధ్వర్యంలో రాయవరం జంక్షన్ నుండి భారీ ర్యాలీతో పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొని కార్యాలయాన్ని ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని పలు పార్టీలకు చెందిన సుమారు వెయ్యిమంది కార్యకర్తలు బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు కేశవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా,జనసేన కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## కలెక్టర్ స్పందనకు 75 ఫిర్యాదులు



నరసరావుపేట మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాలులో మంగళవారం నాడు జాయింట్ కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, ఐసిడిఎస్ పిడి ఉమారాణి, డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్ తదితరులు ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీక రించారు. సుమారు 75మంది అర్జీలను అధికారులకు అంద జేశారు. అందిన అర్జీలను సంబంధిత శాఖలకు అందజేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సుధూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు రెడ్ క్రాస్ సొసైటీ ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేసింది.

## జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



నరసరావుపేట మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నరసరావుపేట సెయింట్ ఆన్స్ స్కూల్లో ఇన్స్పైర్ జిల్లా వైద్య విజ్ఞానిక ప్రదర్శన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో, శాస్త్రీయ వైఖరితో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పరిష్కార మార్గం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లుగా, నూతన అంశాలపై సైన్స్ అండ్ టెక్నాలజీ విషయాలను, పాఠశాల విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకు వచ్చినదని ఏ ఎస్ పి బాలన్స్, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, కరికులం మొదలగు అన్ని వినూత్నమైన విషయాలను చేర్చిందన్నారు. పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ ఎఫ్ జ్యూరీ మెంబర్ డాక్టర్ మహిమ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సెంట్రల్ స్కూల్ సిస్టర్ విక్టోరియా సైన్స్ ఆఫీసర్ మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంగం డైరీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడుమండల పరిధిలోని లగడపాడు గ్రామంలో మంగళవారం సంఘం డైరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో అధికారి శ్రీ ప్రసాదు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సంఘం డైరీ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల నుండి రైతులకు సేవలు అందించడంలో ముందంజలో ఉందన్నారు. డాక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సంఘం డైరీలో ఎవరైతే పాలు పోస్తారో వారి కుటుంబ సభ్యులకు చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్లు పాడి గేదల లోన్లు బోనస్లు ఇన్సూరెన్స్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారన్నారు. సంగం డైరీ అధ్యక్షులు బత్తుల కోటేశ్వరరావు మాట్లాడుతూ సంగు డైరీ ఆధ్వర్యంలో పాడి పరిశ్రమ రైతులకు అందించడలో సంగం డైరీ సేవలు మరువలేమని అన్నారు. అనంతరం 35 గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రతాప్ సూపర్వైజర్ కోటేశ్వరరావు ఎంపీటీసీ హసన్ వలి అల్లా బక్షు తదితర రైతులు సాంబశివరావు ఇబ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభు యేసు మార్గం ఆచరణీయమైనది



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

అందరినీ ప్రేమతో ఆదరించాలని ప్రభువు యేసు సూక్తులు ఆచరణీయమైనవని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. నియోజకవర్గంలోని ముప్పాల మండలం నార్నిపాడు గ్రామంలోని గ్రామస్తులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చర్చి ప్రతిష్ట మహోత్సవంలో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు తమ అభిమాన నాయకుడికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ అన్ని మతాలు సన్మార్గాన్నే సూచించాయని అదేవిధంగా యేసు బోధించిన తత్వం కూడా ప్రతి ఒక్కరికి ఆచరణీయమైనదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన ముగించే సమయం ఆసన్నమైందని గ్రామస్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదాన కార్యక్రమం



గురజాల, మేజర్‌న్యూస్

గురజాల శ్రీ పాత పాటమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు వృద్ధులకు అనాధలకు యాచకులకు స్మైల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురజాల మండలం వైసిపి కన్వీనర్ సిద్దాడపు గాంధీ పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ముఖ్యంగా కరోనా విపత్తులో నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిరుపేదలకి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాలు మాస్కులు శానిటైజర్లు ఆనందయ్య మందు గురజాల అమ్మవారి తిరునాళ్లకు అన్నదాన కార్యక్రమాలు అమ్మవారి చిత్రపటాల పంపిణీ కార్యక్రమాలు ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నారని ఫౌండేషన్ కి మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం ఉపాధ్యక్షులు బండి రవి, షేక్ అజీజ్, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:

సత్తెనపల్లి మండలం గుండ్లూరు అడ్డరోడ్డు వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలైన సంఘటన జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి సత్తెనపల్లి రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడికొండూరు మండలం, కొర్రపాడు గ్రామానికి చెందిన పగిడిపాటి సురేష్(25) అలియాస్ బుల్లి బాబు, సత్తెనపల్లి మండలం, పాకాల పాడు గ్రామంలో జరిగే వివాహానికి హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మార్గమధ్యంలోని గండ్లూరు అడ్డరోడ్డు వద్ద మిర్చి లోడుతో వస్తున్న లారీ, సురేష్ వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం సురేష్ మృతదేహాన్ని సత్తనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇదిలా ఉండగా మృతి చెందిన సురేష్ కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతూ... అతని బంధువులు మంగళవారం సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ ముందు రహదారిపై ధర్నా నిర్వహించారు. ధర్నా వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడడంతో పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి.. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో, వారు ధర్నా విరమించారు. మృతునికి భార్య సుబ్బులు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మృతుని తండ్రి సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ ఎం రాజేష్ కుమార్ తెలిపారు.

# పిఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల-కొండమోడులోని కెయన్ఆర్ విద్యా సంస్థలు పిఎస్ఆర్ డిగ్రీ కాలేజ్ నందు మంగళ వారం జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మరియు శ్రీమతి సరోజినీ నాయుడు జన్మదినోత్సవ సందర్భంగా ఘన నివాళులర్పించారు. మహిళా అధ్యాపకులు శ్రీమతి సరోజినీ నాయుడు చిత్రప టానికి పూలంకృతులను చేసి ఘన నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ కోనేటి నరసింహారావు మాట్లాడుతూ సరోజినీ నాయుడు పుట్టినరోజు జాతీయ మహిళా దినోత్సవంగా జరుపు కుంటున్నామని, సరోజినీ నాయుడు ప్రతి భావంతురాలైన జాతీయ నాయకురాలు, స్వాతం త్ర్య సమరయోధురాలు మరియు ప్రముఖ కవయిత్రి అని ఆమెను నైటింగేల్ ఆఫ్ ఇండియాగా మరియు భారత్ కోకిల అని తెలిపారు. మహిళలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని, నేటి సమాజంలో మహిళలు విద్య, రాజకీయ, క్రీడ రంగాల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ బాడిశం మస్తాన్ రావు, ఉపాధ్యాయలు సాధినేని నరసింహా రావు, చిన్నబోయిన శ్రీనివాస రావు, వంగివరపు రాజా, ఎం సోమశేఖర్, మహిళా ఉపాధ్యాయులు శ్రీమతి కోనేటి ప్రసన్న, షేక్ రజియా, డి శివ నాగమల్లేశ్వరి. బి ఇందు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కౌలు రైతు మృతి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణానికి చెందిన కౌలు రైతు పొలంలో విద్యుత్ వైర్లు సరి చేస్తుండగా షాక్కు గురై మృతి చెందాడు. పట్టణంలో రవి స్వీట్స్ షాపు నడిపే కొత్తకాపు శంకర్ రెడ్డి (60) చాలా సంవత్సరాలుగా శ్రీరామప్ప గుడి మాన్యాన్ని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. ఎప్పటి లాగే ఈ ఏడాది కూడా వరి వంట వేశారు. మంగళవారం బోర్ దగ్గర వైర్లు సరిచేయాటానికి వెళ్ళి విద్యుత్ షాక్కు గురై శంకర్ రెడ్డి మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు, పిల్లలు ఇద్దరికి వివాహాలు జరిగాయి.

## కోడి పందాల నిర్వాహకుల అరెస్టు



మాచర్ల, మేజర్‌న్యూస్

మాచర్ల రూరల్ పరిధి జమ్మలమడక గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న 9 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద ఉన్న 11960 రూపాయలు ఒక కోడిని స్వాధీనపరుచుకున్నట్లు మాచర్ల రూరల్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ మాచర్ల రూరల్ పిఎస్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎస్టీయూఏపీ రాష్ట్ర కౌన్సిలర్ గా గుడిసె దేవరాజు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ఎస్టీయూ ఏపీ రాష్ట్ర కౌన్సిలర్ గా అచ్చంపేట మండల పరిధిలోని చామర్రు ఎంపీపీ మెయిన్ పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గా పనిచేస్తున్న గుడిసె దేవరాజు ను ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గా ... ఎస్టీయూ పల్నాడు జిల్లా 77వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్టీయూ ఏపీ అధ్యక్షులు దార్ల పెద్దబాబు రాష్ట్ర కౌన్సిలర్ గా ఎంపిక చేయడం పట్ల అచ్చంపేట మండల ఎస్టీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గంగయ్య, వేణుగోపాలరావు, అచ్చంపేట ఎస్టీయూ నాయకులు సాంబశివరావు, సుశీల, ప్రసన్న, బేబీ రాణి , అమరావతి మండలం నాయకులు వెంకటేశ్వరరావు ఐజాక్, మరియదాసు, మోహన్ నాయుడు, మారుతి రవిశంకర్, అనిల్ కుమార్ తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా నిత్య సహాయమాత మహోత్సవాలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

నిత్య సహాయమాత 58వ మహోత్సవాలు మాచర్ల పట్టణంలోని ఆర్సిఎం దేవాలయం నందు ఘనంగా జరిగాయి. రెవరెండ్ ఫాదర్ కొమ్మారెడ్డి లూర్దు మరెడ్డి ఆధ్వర్యంలో సమిష్టి దివ్య బలి పూజా కార్యక్రమం నిర్వహించారు. క్రైస్తవ భక్తులు పెద్ద ఎత్తున చర్చి ప్రాంగణానికి చేరుకొని తల్లికి ఒత్తులు సమర్పించారు. బాణాసంచా విద్యుత్ దీప కాంతులతో మాచర్ల పట్టణ పురవీధుల్లో తేరు ప్రదక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల విచారణ గురువులు కొమ్మారెడ్డి రఫెల్ రెడ్డి, మరిరెడ్డి, రత్నబాబు, జోసఫ్, బాలసాగర్, కన్నా, అనిల్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మతకన్యలు, క్రైస్తవ సంఘ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. దేవాలయ మహోత్సవాల సందర్భంగా మాచర్ల నియోజకవర్గస్థాయిలో వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు జానపద నృత్యాలు, ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

## తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు పరీక్షలు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో నెలలు నిడకుండా 2కేజీ ల కన్న తక్కువ బరువుతో పుట్టినట్టు వంటి పిల్లలకు ఆర్ బీ ఎస్ కె వారి డి ఈ ఐ సీ ఆధ్వర్యంలో రాజమండ్రి గౌతమి నేత్రాలాయం సహకారంతో మంగళవారం రెటినోపతి ఆఫ్ ప్రీ మెచ్చురిటీ నిర్వహించడం జరిగింది. చిన్నపిల్లల కంటి నరముల ఎదుగుదల సమస్య వున్నదా లేదా అని తెలుసుకొనుట కు చేయవలసి వుంటుంది. ఈ స్క్రీనింగ్ లో 12 మంది బరువు తక్కువ ఉన్న పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇలా ప్రతి నెల పరీక్షలు చేసి ఏదన్నా సమస్య కనుగొంటే ఉచితంగా వైద్యం అందిస్తారని చెప్పారు.

# పల్నాడు మణిహారం మెడికల్ కాలేజీ 10 రోజుల్లో ప్రారంభిస్తాం: ఎమ్మెల్యే కాసు




పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్ మండలంలోని బ్రహ్మణపల్లి వద్ద నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ – హాస్పిటల్ లో జరుగుతున్న పనులను పరిశీలించి వాటిని త్వరగా పూర్తి చేయాలని సంబంధించిన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్నాడు నడిబొడ్డులో సుమారు 500 కోట్ల రూపాయల విధులతో 600 పడకల ఆసుపత్రి అతి త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు.మొదటి ఫేజ్ కింద హాస్పిటల్ నందు 100 పడకలను మరో వారం, పదిరోజులలో ప్రారంభిస్తున్నామని తెలిపారు.ప్రారంభించిన పది రోజులలో దానికి సంబంధించిన యంత్రాలు,పరికరాలు,వైద్య సిబ్బంది అందరూ అందుబాటులోకి వస్తారన్నారు. నెలకు రెండు పడకలను పెంచుకుంటూ రాబోయే ఆరు నెలల్లో 600 పడకల ఆసుపత్రి పూర్తిగా ఆధీనంలోకి వస్తుందన్నారు.అలాగే 2025 సంవత్సరంలో జూన్ జూలై లోపు కాలేజీ నిర్మాణం కూడా పూర్తవుతుందన్నారు. నిర్మాణం పూర్తయిన వెంటనే 100 మెడికల్ సీట్లు విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభిస్తారన్నారు. వైద్య విద్యార్థులు చదువుకోవడానికి అన్న విధాల సౌకర్యాలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో నాలుగైదు సంవత్సరాల్లో సుమారు 500 మంది విద్యార్థులు చదువుకోవడానికి అడ్మిషన్లు వస్తాయన్నారు.

ఇకనుండి వైద్యం కోసం నరసరావుపేట గుంటూరు హైదరాబాద్ లాంటి పెద్ద పట్టణాలకు వెళ్లే పని లేకుండా ఇక్కడే అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇంత త్వరగా పనులు పూర్తి చేస్తున్న మెఘా ఇంజనీరింగ్ సంస్థకు, కార్మికులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## నా గురించి మాట్లాడే అర్హత అనిల్ యాదవ్‌కు లేదు:ఎమ్మెల్సీ జంగా



దాచేపల్లి, మేజర్‌న్యూస్: నా గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కు లేదని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. తనపై చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. పదవుల కోసం తాను ఆశపడలేదని, బీసీలకు రాజ్యాధికారం దక్కాలన్నదే తన తాపత్రయని చెప్పారు. తనను హేళన చేసినవారే వైసీపీలో పెత్తనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవులు ఇవ్వలేదని నేను చెప్పలేదు. ఎచ"మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నా గురించి మాట్లాడారు. నాకు ఎవరో స్లిప్ ఇచ్చారని దాని ప్రకారం నేను మాట్లాడానని విమర్శించారు. ఈ వ్యాఖ్యలు ఆయన అజ్ఞానానికి నిదర్శనం అన్నారు.భజన చేయడం నా పద్దతి కాదు. ఒకరిని పొగడటం, నిందించడం నేను చేయలేదన్నారు. పదవులు ఇవ్వలేదని నేను చెప్పలేదన్నారు.నా గురించి మాట్లాడే అర్హత అనిల్‌కు లేదని మరోసారి పునరుద్ఘాటించారు.ఎవరి మొప్పు కోసం రాజకీయం చేయలేదు. నన్ను ఎంపీగా పోటీ చేయమన్నారని అనిల్ అంటున్నారు. నేను పదవుల కోసం ఆశ పడలేదు. పదవులిచ్చారు గాని,అధికారం మాత్రం ఇవ్వలేదని చెప్పాను. బీసీలకు గౌరవం ఇవ్వలేదని.. వారి మనోభావాలు దెబ్బతింటున్నాయని చెప్పానన్నారు. వైఎస్సార్‌కు భారతరత్న ఇవ్వాలని పాదయాత్ర చేశాను. స్వేచ్ఛ సమానత్వంతో బీసీలు అభివృద్ధి చెందాలి. బీసీలకు రాజ్యాధికారం కావాలి. 2014లో ఓడిపోతానని తెలిసే టికెట్ ఇచ్చారనడం హాస్యాస్పదమన్నారు . నేను సర్పంచ్ అయినప్పుడు అనిల్ లాగులు కట్టుకొని ఉంటాడు. వైసీపీ వాళ్ళు క్రాస్ ఓటింగ్ చేయడంతోనే నేను ఓడిపోయానన్నారు. నన్ను హేళన చేసినవారే ఈరోజు అక్కడ పెత్తనం చేస్తున్నారన్నారు.నా ఆస్తుల మీద విచారణ చేయించండి. నిందలు మానండి.. ఎవరి మెప్పు కోసం మాట్లాడకండి" అంటూ అనిల్ యాదవ్‌కు జంగా కృష్ణమూర్తి హితవు పలికారు. ప్లేస్ మారింది, నేను మారలేదు.. నాలో ఫైర్ అలాగే ఉందన్నారు. కాగా, వైసీపీలో బీసీలకు ప్రాధాన్యం లేదని జంగా కృష్ణమూర్తి చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. పదవులు ఉన్నన్ని రోజులు అంతా అనుభవించి ఇప్పుడు నెగెటివ్‌గా మాట్లాడడం కరెక్ట్ కాదని వ్యాఖ్యానించారని అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని పాతూరు శివాలయం వద్ద టూ వీలర్ పై అక్రమంగా తరలిస్తున్న రాయల్ స్టాగ్ 12 బాటిళ్లు, బ్లెండర్స్ ప్రైడ్ 3 బాటిల్ల మద్యం ను పట్టుకున్నట్లు సెబ్ సీఐ కిషోర్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం మాచర్ల పట్టణానికి చెందిన గంట మణికంఠ తన ద్విచక్ర వాహనంపై అక్రమ మద్యం తరలిస్తున్నాడన్న ముందస్తు సమాచారంతో దాడి జరిపి మద్యం బాటిల్లను ద్విచక్ర వాహనాన్ని స్వాధీనపరుచుకొని ముద్దాయిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

## బ్రహ్మయ్య మృతి అత్యంత బాధాకరం: కంచేటి సాయి



పెదకూరపాడు మేజర్ న్యూస్

తెదేపా కార్యకర్త సిద్ధి బ్రహ్మయ్య మృతి అత్యంత బాధాకరమని ఆయన పార్టీకి ఎనలేని సేవలను అందించారని ఆయన లేని లోటు తీర్చలేనిదని తెదేపా సీనియర్ నాయకులు కంచేటి సాయి పేర్కొన్నారు. క్రోసూరు మండల పరిధిలోని ఉయ్యందన గ్రామంలో క్రోసూరు పిఏసిసి మాజీ అధ్యక్షుడు లేళ్ల వెంకట్రావు బావ సిద్ధి బ్రహ్మయ్య బైక్ ఆక్సిడెంట్‌లో అకాల మరణం చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న తెదేపా సీనియర్ నాయకులు పంచాయతీ భృతి కాయాన్ని దర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, బండారు రాము, మాజీ వైస్ ఎంపీపీ సూరయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, ఇతర గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ ఐ కృష్ణ ప్రసాద్ సేవలు అభినందనీయం:కమిషనర్ వెంకట దాసు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:

బ్రతుకుతెరువు కోసం విదేశాలకు వెళ్లినా,జన్మభూమి ని మర్చిపోకుండా ఈ ప్రాంతంలో సేవలందించేందుకు కృషి చేస్తున్న , ఎన్.ఆర్.ఐ కృష్ణ ప్రసాద్ సేవలు ఎంతో అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ డి వెంకట దాసు అన్నారు. కృష్ణ ప్రసాద్ మనవడు పుట్టినరోజు సందర్భంగా మాచర్ల సూర్య కిరణ్ దివ్యాంగుల పాఠశాలలో, స్వామి వివేకానంద అనాధాశ్రమంలో పేదలకు, దివ్యాంగులకు, అన్నదానం చేయటం ఎంతో హర్షనియమన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటదాసు మాట్లాడుతూ ఉన్నత స్థానాలకు ఎదిగిన వారు చాలామంది తమ పుట్టినఊరు ,సొంత వాళ్ళను ,కూడా మర్చిపోతున్నారని అలాంటి ఈ రోజులలో దశాబ్దాల క్రితం ఇక్కడి నుండి వెళ్లిన కృష్ణ ప్రసాద్ మాచర్ల ప్రాంతాన్ని మర్చిపోకుండా తన ఇంటి శుభకార్యాలలో ఇక్కడ పేదలకు అన్నదానం ,అలాగే ఇతర సహాయ కార్యక్రమాలు చేస్తూ సేవలందించటం అభినందనీయం అన్నారు. ఇక్కడున్న మిత్రుల ద్వారా ఈ కార్యక్రమాలు నిర్వర్తించడం చాలా సంతోషం అన్నారు. మానసిక వికలాంగుల పాఠశాలలో పిల్లలకు అలాగే వివేకానంద స్టూడెంట్ హోమ్ లో అనాధలకు ,పరిసర ప్రాంతంలోని చెంచు గిరిజన పేదలకు ,అన్నదానం చేయడం ,దానికి మిత్రులందరు, తమ వంతు సహకరించడం చాలామంది స్ఫూర్తిదాయకంగా తీసుకోవాల్సిన విషయం అన్నారు .వివేకానంద అనాథ ఆశ్రమ నిర్వాహకులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కృష్ణ ప్రసాద్ ప్రతి ఏడాది తన మనవల్ల పుట్టినరోజు వేడుకలు మిత్రులు ద్వారా ఇక్కడ జరపటం చాలా అభినందనీయమని దూరప్రాంతాలకు వెళ్లి సంపాదించుకున్న దానిలో కొంత ఈ ప్రాంతాల పేదలకు ఖర్చు చేయడం ,అన్నదానమే కాకుండా పలు రకాలుగా ఆదుకోవడం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మెట్టు గోవిందరెడ్డి, సూర్య కిరణ్ దివ్యాంగుల పాఠశాల డైరెక్టర్ జనార్ధన రాణి, టీచర్లు విజయలక్ష్మి దుర్గ, జ్ఞానమ్మ,సుల్తానా, ఫని, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఉద్యోగాల పేరిట అబద్ధాలు : ఎమ్మెల్యే బొల్లా



వినుకొండ మేజర్‌న్యూస్
టిడిపి వాళ్ళు దొంగ ప్రమాణాలు చేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి జాబులు ఇవ్వలేదు అనడం కళ్ళకు గంతలు గట్టి మాటలు ఉందని రెండు లక్షల పద్నాలుగు వేల సచివాలయ జాబులు కనిపించడం లేదా అని ప్రశ్నించిన ఆయన చంద్రబాబునాయుడు 2014-19 మధ్య ఎన్ని జాబులు ఇచ్చారో చెప్పాలన్నారు. కొత్త పరిపాలన కొత్త వ్యవస్థలను తెచ్చి అనేక ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు డీఎస్సీ వదిలి 6100 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపిన ఆయన వారిని మాయ చేసేందుకు ధర్నాలు చేసుకుంటారని దుయ్యబట్టారు. టిడిపి జనసేన కలిసి పోటీ చేసిన బలం సాలదు అనే భయంలో బిజెపిని చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారి అనంతరం కాంగ్రెస్ను కూడా కలుపుకుంటారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు వరికపూడి సెల అనుమతులు ఎవరు తీసుకురాలేక పోయారని దాని సాధించిన ఘనత ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందినది అన్నారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉండి ఒక పని కూడా చెప్పుకోదగినవి చేయలేకపోయారని అసెంబ్లీ సెక్రటరీఏట్‌లు కూడా తాత్కాలికమైనని బాబుది అంతా గారడీ అని తెలిపిన ఆయన స్థానిక మాజీఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు బొల్లా బ్రహ్మనాయుడు అసెంబ్లీలో కనపడటం లేదని తెలపడం బాధాకరమని అన్ని సంవత్సరాలు ఉన్న తమరు ఏం పీకారో చెప్పాలన్నారు 175 ఎకరాలు అవినీతిని వాటిపై ధర్నా చేసి ఎంక్వయిరీలో సెంటు భూమి లేదని తేల్చినప్పటికీ మరో దానిపై ధర్నాకు సిద్ధమవుతారని తెలిపారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వైసీపీ సంక్షేమ ఫలాలను అభినందించిన విషయాన్ని కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మల సీతారామన్ ఒప్పుకున్న సంగతి గుర్తుచేసిన ఆయన టిడిపి హయాంలో నీరు చెట్టు మట్టి పేరిట దోచుకున్నారని తెలిపారు. జీవి ఆంజనేయులు వ్యాపారాలలో అంతా మోసమేనని నాలుగు నెలలకు ఒక ఆర్‌ఓసి మారుస్తూ కంపెనీల పేర్లను రోజుకు ఒకటి పెడుతూ రైతులను మోసం చేస్తున్నారని తెలిపిన ఆయన చంద్రబాబు నాయుడుని దేవుడు కాకోల్చడం బాధాకరమని ప్రజల ద్రోహి చంద్రబాబుని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో గొడవలు సృష్టించడం అందుకు సహకరిస్తున్న టిడిపిని తరిమికొట్టాలని మతతత్వ పార్టీ బిజెపితో పెట్టుకోవాలని పొత్తుకు పాకులాడుతున్నారని నాడు చెడ్డగా కనిపించిన బిజెపి నేడు మంచి ఎలా అయిందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ వెంకటరామిరెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు (చిన్నబ్బాయి) వైకాపా నాయకులు పాల్గొన్నారు.

### అనిల్ యాదవ్ బహిరంగ సభను జయప్రదం చేయండి: బొల్లా బ్రహ్మనాయుడు

ఈనెల 14వ తేదీ బుధవారం నరసరావుపేటలోని పల్నాడు సెంటర్లో జరుగు తున్న నరసరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అనిల్ యాదవ్ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కోరారు.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆయన సూచించారు.

## బీసీలకు వెన్నుదన్నుగా ఎన్టీఆర్ - చంద్రన్న

### డాక్టర్ కొమ్మాలపాటి



పెదకూరపాడు మేజర్‌న్యూస్
నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జి డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో మన ఇంటికి మన కొమ్మాలపాటి అనే కార్యక్రమంలో భాగంగా కోనూరు బీసీ కాలనీలో తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ బీసీలకు వెన్నుదన్నుగా ఉన్నది ఆనాడు ఎన్టీఆర్ నేడు చంద్రబాబు అని అన్నారు. ఒక్క అవకాశమని పదవిలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ సోదరులకు తీరని అన్యాయం చేశారని ఆయన ధ్వజమెత్తారు. సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని అతలా కుతలం చేసి బీసీలకు ఉపాధి అవకాశాలను అభివృద్ధి లేకుండా చేసిన జగన్ రెడ్డికి రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వారిని కోరారు. ఇచ్చిన వాగ్దానాలను కూడా అమలుపరచకుండా 55 నెలలు నియంత పాలనలో బీసీలపై దాడులు చేయించి వారిని ఆర్థికంగానే కాకుండా మానసికంగా దెబ్బతీసే ప్రయత్నం చేశాడని ఆయన అన్నారు . బీసీల ప్రగతి తెలుగుదేశంతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలను చైతన్యవంతులు చేస్తు, వైసిపి అసమర్థ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ లిబీసీలకు రక్షణచట్టంలి తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలవాలని నిర్ణయించింది తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. బీసీలపై జరుగుతున్న దాడులు అక్రమ కేసులను పెట్టే అవినీతిమంతమైన వైసీపీ ప్రభుత్వాన్ని గద్ద నింపాలని నాయకుల కోరారు.

## మున్సిపల్ కమిషనర్ వైసీపీ నేతలకు వత్తాసు పలుకుతున్నారు



నరసరావుపేట మేజర్‌న్యూస్
మున్సిపల్ కమిషనర్ వైసీపీ నేతలకు వత్తాసు పలుకుతున్నారని పల్నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌కు వినుకొండ టీడీపీ 5వవార్డు కౌన్సిలర్ అంజలీదేవి వినతిపత్రం అందజేశారు. ఈసంధర్భంగా అంజలీదేవి మాట్లాడుతూ కౌన్సిలర్ అయిన మాకు స్థానిక అధికారులు కనీస ప్రోటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కమిషనర్ వైసీపీ నేతలకు వత్తాసు పలుకుతున్నారని, ఎన్నికల ముందు అభివృద్ధి పేరుతో గత కొన్ని రోజుల క్రితం జరిగిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గా, ఒక ప్రజా ప్రతినిధిగా తనకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రోద్బలంతో, అధికారులు కూడా తమకు అన్యాయం చేస్తున్నారని, స్థానిక 5వ వార్డు వైసిపి నేత అచ్చురామూర్తి బహిరంగంగా తాను కౌన్సిలర్ నని చెప్పుకుంటున్నారని, అందుకు అధికారులు కూడా ఎటువంటి స్పందన లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. దీని పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో వినుకొండ పట్టణ మాజీ కౌన్సిలర్ పివి సురేష్ బాబు, సీనియర్ నాయకులు పి వి సుబ్బారావు, వేముల రాజశేఖర్ మరియు బత్తుల గోవిందరాజులు దుల్ల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## స్థాయి మరిచి మాట్లాడొద్దు: శ్రీనగర్ వైయస్సార్సీపి నేతలు



దాచేపల్లి,మేజర్‌న్యూస్
ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి నీది కాదని మాజీ సర్పంచ్ మాజీ పుల్లారావుకు హితవు పలికారు. మంగళవారం శ్రీనగర్ గ్రామంలో వైసిపి నేతలు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అన్ని వర్గాలకు,అన్ని కులాలకు సమానంగా రాజకీయ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు.ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నాయకత్వంలో శ్రీనగర్ గ్రామంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేసాం, నవరత్న పథకాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి జరిగిందన్నారు. గ్రామంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా ఎన్నో మేలు పొందారన్నారు. ప్రభుత్వం ఇస్తున్న నగదు ద్వారా గ్రామంలోని బలహీన వర్గాల ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. గ్రామంలో అర్హులైన నిరుపేదల కు ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. ప్రతి నెల ఇంటికే వెళ్లి వాలంటీర్లు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు అందజేస్తున్నారన్నారు. గ్రామంలోని ఎస్సీ ఎస్టీలకు బిసి మైనార్టీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్నారు అన్నారు. ఎస్సీలకు సంవత్సరంనర సర్పంచి పదవి కూడా ఇచ్చేలా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. మా అందరి సహకారంతోనే నీవు సర్పంచ్ అయ్యావా అన్న సంగతి మర్చిపోతున్నారన్నారు. టిడిపి నుంచి వైయస్సార్ సిపిలోకి పుల్లారావు వస్తే మేమంతా స్వాగతించామన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నీకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని మర్చిపోకూడదన్నారు. గ్రామ అభివృద్ధికి పాట పడుతున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమన్నారు . ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం పద్ధతి కాదన్నారు.

2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు జగన్ అవకాశం ఇచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో జంగా కృష్ణమూర్తి ఓడిపోయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి జంగా కృష్ణమూర్తికి ఎమ్మెల్సీ ఇచ్చారన్నారు. తర్వాత ప్రభుత్వం విప్, బీసీవిభాగానికి అధ్యక్షులుగా చేశారన్నారు. అన్ని విధాలుగా జంగా కృష్ణమూర్తిని సీఎం అభిమానించి పక్కన కూర్చోబెట్టుకున్నారన్నారు. ఇప్పుడు జంగా కృష్ణమూర్తి సీఎంని విమర్శించడం భావ్యంగా లేదన్నారు. 2019 ఎలక్షన్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో 17ఎమ్మెల్యే సీట్ల గాను 16సీట్లు ఒకే సామాజిక వర్గానికి చంద్రబాబు ఇస్తే, జగన్ అన్ని వర్గాలకు సీట్లు ఇచ్చారన్నారు. అప్పుడు జంగా కృష్ణమూర్తి గారికి సామాజిక న్యాయం గుర్తుకు రాలేదా... ఇప్పుడు అన్ని వర్గాలను ఆదరించి రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్న సీఎంను విమర్శించడం తగదన్నారు. విలేకరుల సమావేశంలో పాముల శంకర్,వంగూరి సాల్మన్ రాజు కాటపల్లి శ్రీకాంత్, పోలేసుధాకర్, కోటేశ్వరరావు, ఈర్లకాశయ్య, సన్నెబోయిన గోపి చింత వెంకట రామరాజు,ఓర్సు నాగేశ్వరరావు, కుంచ గంగయ్య, షేక్ నాగుల మీరా, జరపాల చిన కోటయ్య, ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బీసీలపై జగన్ రెడ్డిది కపట ప్రేమ

### మద్దిరాల గంగాధర్

పెదకూరపాడు మేజర్‌న్యూస్:
తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపాలో జగన్ మోహన్‌రెడ్డి ఒంటెద్దు పోకడతో బీసీ నాయకులు బయటకు వస్తున్నారని గంగాధర్ ధ్వజమెత్తారు.వైసీపీ బీసీసెల్ ప్రెసిడెంట్ జంగా కృష్ణమూర్తి బయటకు వచ్చి బీసీ నాయకులకు వైసిపిలో గౌరవం లేదని అన్నారని, అంటే బీసీలకు వైసీపీలో ప్రాధాన్య లేదని స్పష్టంగా అర్థం అవుతుందని తెలిపారు. బీసీల ద్రోహి జగన్ మోహన్ రెడ్డి అని ఆపార్టీలోని నేతలే అంటున్నారని గంగాధర్ అన్నారు. జంగా కృష్ణమూర్తి చెప్పడంతో జగన్‌రెడ్డి అసలు స్వరూపం బయటపడిందన్నారు. బీసీలపై జగన్ రెడ్డి కపట ప్రేమను చూసి ఓట్లు వేసి బీసీ సోదరులు మోసపోయారని ఆరోపించారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం బీసీలను, బడుగూ బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నారన్నారు. సామాజిక న్యాయం పేరుతో బీసీలను దగా చేస్తున్నాడు జగన్‌రెడ్డి అని ఆరోపించారు. బీసీలకు తాత్కలిక పదవులిచ్చి ....పవర్‌ని మాత్రం రెడ్ల చేతిలో పెట్టారు. వైసీపీలో బీసీలు అవమానాలకు గురౌతున్నారు.ఎంతోమంది బీసీ నాయకులు వైకాపాకు దూరం అవుతున్నారని, ఎందుకంటే వైకాపాలో బీసీలకు సరైన గౌరవం లేదు, స్వేచ్ఛ లేదు. పవర్ లేదు. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు వైసీపీలో సరైన న్యాయం జరగలేదని అన్నారు.నేతి బీరకాయలో నెయ్యెంత నిజమో..జగన్ మోహన్ రెడ్డి వైసీపీలో సామాజిక న్యాయం అంతే నిజమన్నారు. ఇలాంటి బూటకపు ప్రభుత్వాన్ని కూకటివేర్లతో పెకలించి బీసీలకు అండగా నిలిచే తెలుగు దేశంపార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.